క్లుప్తంగా

బజరంగ్‌దళ్ నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షుడు సాకుంట్ల శ్రీనివాస్, కార్యదర్శి మండల రాజు



నియామక పత్రం అందజేస్తున్న వీహెచ్‌పీ నాయకులు

కందుకూరు: విశ్వహిందు పరిషత్ బజరంగ్‌దళ్ కందుకూరు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సాకుంట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మండల రాజు ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. నూతన కమిటీని ఆదివారం ప్రకటించారు. కందుకూరు ప్రఖండ అధ్యక్షుడిగా ఎగ్గిడి అనిల్, ఉపాధ్యక్షుడిగా అక్కనపల్లి నవీన్, ప్రధానకార్యదర్శిగా మాదరమోని సురేష్, బజరంగ్‌దళ్ సంయోజక్‌గా ఆయిళ్ల దినేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సాకుంట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల్లో వీహెచ్‌పీ బజరంగ్‌దళ్‌ని విస్తరింపజేస్తామన్నారు. దేవాలయాలు, హిందూ సంప్రదాయాలను పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా సంయోజక్ ఎర్ర రాఘవేందర్, జిల్లా సహా సంయోజక్ మండల ఈశ్వర్ పాల్గొన్నారు.

శాకంబరి అలంకరణలో ప్రత్యంగిరా అమ్మవారు



ప్రత్యంగిరా అమ్మవారు

దిల్‌సుఖ్‌నగర్: ఆర్‌కేపురం డివిజన్‌లోని కుర్తాళం పీఠం వారాహి సమేత శ్రీ ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో ఆదివారం శాకంబరి సేవ కనుల పండుగగా నిర్వహించారు. వివిధ రకాల కూరగాయల అలంకరణతో అమ్మవారు దర్శనమిచ్చారు. దేవాలయ ప్రాంగణమంతా వేల కొలిది కూరగాయలతో అలంకరించారు. ఈ పూజ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహేశ్వరం సెక్రటరీ అరవింద్ శర్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా మునిపల్లె శ్రీనివాస్ మాట్లాడుతూ ఆషాఢ మాసం ఆదివారం కావడం వలన దాదాపు పదివేల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశామని తెలియజేశారు.

బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు

హస్తినాపురం: తప్పిపోయిన బాలుడిని చేరదీసిన వనస్థలిపురం పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ వై.అశోక్‌రెడ్డి తెలిపిన మేరకు.. కృష్ణానగర్‌కాలనీలో పండ్ల షాపులో సంగీత నిషత్, బాల్‌దేవ్ నిషత్ దంపతులు పనిచేస్తున్నారు. వీరి కుమారుడు వేద్ నిషత్ (3) షాపునుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. స్పందించిన ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి సిబ్బందిని అప్రమత్తం చేసి బాలుడిని గుర్తించారు. అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతుబజార్‌లలో కూరగాయల ధరల ఈ విధంగా ఉన్నాయి. టమోటా (లోకల్) ఒక కిలో రూ.27, (618 రకం) రూ.27, వంకాయ రూ.40, బెండ రూ.28, పచ్చిమిర్చి రూ.50, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.35, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.19, క్యారెట్ రూ.35, దొండ రూ.35, ఆలుగడ్డ రూ.40, ఉల్లిగడ్డ రూ.39, గోకరకాయ రూ.33, దోసకాయ రూ.15, సొరకాయ రూ. 11, పొట్లకాయ రూ.15, అరటి కాయ రూ.10, చిక్కుడుకాయ రూ. 65, అర్వి రూ.40, మునగ రూ.60, చిలుకడ దుంప రూ.45, బీట్‌రూట్ రూ.25.

చల్మారెడ్డికి ఘన నివాళి

మంచాల: తెలంగాణ పోరాట యోధుడు, జేపీసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వెదెరె చల్మారెడ్డి గొప్ప నాయకుడని మంచాల మండల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామంలో చల్మారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్మారెడ్డి చిన్నతనం నుంచే పోరాట పటిమ గల నాయకుడని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు రఘుపతి, లాలగారి జంగయ్య, పిడుగు శివ, మజీబ్, పిడుగు సాయి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా బోనాల సంబురాలు

నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆదివారం మహంకాళీ బోనాలు ఘనంగా నిర్వహించారు. దప్పువాయిద్యాలు, పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో ఆధ్మాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. మామిడిపల్లి గ్రామంలో మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు.



బడంగ్‌పేట్: నాదర్‌గుల్‌లో పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి



పహాడీషరీఫ్: బొడ్రాయి పూజలో ఎమ్మెల్యే సబితారెడ్డి



మహేశ్వరం: పోచమ్మ తల్లి ఆలయంలో మేయర్ పారిజాత



కందుకూరు: ఆకులమైలారంలో బోనాలతో భక్తులు



మీర్‌పేట: ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు



బడంగ్‌పేట్: సీఐ నాగరాజును సన్మానిస్తున్న పోచమ్మ ఆలయ కమిటీ



పహాడీషరీఫ్: మామిడిపల్లిలో బోనంతో కార్పొరేటర్ సబిత

కళాభవనం నిర్మించాలి

బీజేపీ నాయకుడు నరేందర్‌రెడ్డి

కేశంపేట: కళాకారులను ప్రోత్సహించేందుకు నియోజకవర్గ కేంద్రంలో కళాభవనం నిర్మించాలని బీజేపీ నాయకులు కర్రేడ్ల నరేందర్‌రెడ్డి అన్నారు. షాద్‌నగర్‌లో వివిధ నాటక పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం షాద్‌నగర్‌లో కళాభవనం నిర్మిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చాలేదని ఆరోపించారు. అంతరించిపోతున్న నాటకాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

కులవృత్తులకు ప్రోత్సాహకం అందించాలి

చేవెళ్ల: గ్రామాల్లో కులవృత్తులు చేసుకునే వారికి తగిన ప్రోత్సాహకం అందించాలని పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని పామెన గ్రామంలో ఆదివారం దప్పులు వాయించే వృత్తిదారులకు మాజీ సర్పంచ్ దవాల్‌గారి గోపాల్‌రెడ్డి తన తండ్రి మానిక్యరెడ్డి జ్ఞాపకార్థం వారికి దప్పులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలో ఉండే అన్ని వృత్తుల వారు కలిసి మెలిసి ఉంటూ పండుగలను జరుపుకోవటం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రస్తుతం బోనాల ఉత్సవాలు అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయని ఈ బోనాలు ఉత్సవాలు అంటే ముందుగా గుర్తుకు వచ్చేది దప్పుల చప్పులు. కావున, కొత్త దప్పులను ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్, గ్రామ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, నాయకులు బాబు, వెంకటేశ్, విజయ్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, వినయ్ కుమార్, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.



దప్పులు అందజేస్తున్న గోపాల్‌రెడ్డి

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

మహేశ్వరం: గొల్లూరు మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు మంద జంగయ్య(66) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. 1995–2000 సంవత్సరంలో సర్పంచ్‌గా పని చేశారు. గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. టీడీపీ నుంచి తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించి బీఆర్‌ఎస్ పార్టీలో పని చేస్తున్నారు. జంగయ్య మరణ వార్తా విన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిలు గొల్లూరులోని ఆయన స్వగృహానికి చేరుకొని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. సర్పంచ్‌గా మంద జంగయ్య నిస్వార్థంగా, అవినీతికి తావులేకుండా గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేశారని, ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించేవారని సబితారెడ్డి, తీగల కృష్ణారెడ్డి కొనియాడారు. అనంతరం వారి కుమారులు మంద దర్శన్, శ్రీరామ్‌లతో మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఘుమారెడ్డి, బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు చంద్రయ్య, మాజీ సర్పంచ్‌లు హరినాథ్‌గౌడ్, మనోహర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ అంబయ్య, నాయకులు నందుపల్లి కుమార్, ఆనంద్, బాల్‌రాజ్, రాజు,పోషయ్య, హరి, చిన్నా, లడ్డూ పలువురు పాల్గొన్నారు.



జంగయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి

పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

- అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ చేసిందేమీలేదు
- బీఆర్‌ఎస్ కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న గిరిజన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ కొత్తూరు మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్ అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం గిరిజనులకు చేసిందేమిటని కాంగ్రెస్ పార్టీ గిరిజన నాయకులు మతిలేకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులు మెప్పుకోసం విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. గిరిజన నాయకుడు రాంబల్‌నాయక్‌ను విమర్శించే స్థాయి మీది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండాల్లో అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటుగా గిరిజనుల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని అన్నారు. పట్టణంలో బీఆర్‌ఎస్ హయాంలో ప్రారంభించిన బంజారాభవన్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తే గిరిజన జాతికి మేలు జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సమయంలో చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తండాలకే ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గిరిజన సంఘం నాయకులు రామునాయక్, మోహన్‌నాయక్, సుధాకర్, మోహన్, రాజునాయక్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

జైపాల్‌రెడ్డికి ఘన నివాళి

కడ్తాల్: విలువల వైతాళికుడు ఉత్తమ పార్లమెంటేరియన్ దివంగత మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి వర్ధతి వేడుకలను ఆదివారం హైదరాబాద్‌లోని స్మృతి వనంలో ఘనంగా నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని జైపాల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి తదితరులు నివాళులర్పించారు.

మండల కేంద్రంలో...

మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ సూదిని జైపాల్ రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, భాస్కర్ రెడ్డి, హన్మానాయక్, వేణుగోపాల్, జహంగీర్‌బాబా, రాంచందర్‌నాయక్, హీరాసింగ్, లక్పతినాయక్, లక్ష్మణ్, మల్లేశ్‌గౌడ్, అశోక్, శ్రీను, రవి, ఇమ్రాన్, షాబుద్దీన్, యాదయ్య, పాల్గొన్నారు.



కడ్తాల్: నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మాజీ జెడ్పీటీసీ విజితారెడ్డి

రైతును రాజు చేయడమే లక్ష్యం: కిషన్ రెడ్డి

మాడ్గుల: రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మాజీ మంత్రి జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా కోట్ర చౌరస్తాలో ఆయన విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సభ వేదికలో భాగంగా బట్టు కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమని పేర్కొన్నారు. మాజీ మంత్రి జైపాల్ రెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డికి నాగలి బహూకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

లాలు నాయక్ సేవలు మరువలేనివి

మంచాల: చెన్నారెడ్డి రెడ్డి గూడ మాజీ సర్పంచ్ మంచర్ల లాలు నాయక్ సేవలు మరువలేనివని, ఆయన మృతి తీరనిలోటని కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొంగర విష్ణు వర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం అయన లాలు నాయక్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారెడ్డి గూడ మొదటి సర్పంచ్‌గా ఆయన ఎన్నికై నట్లు చెప్పారు. సర్పంచ్‌గా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ జెనిగె వెంకటేశ్, చీమల జంగయ్య, ముచ్చర్ల వెంకటేష్, ఎడమ నరేందర్‌రెడ్డి, గుడ్డి మల్ల చంద్రయ్య, మార సురేష్, లాలు నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, స్వామి, లక్ష్మణ్, ఫకీర పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన మల్లేపల్లి జంగారెడ్డి, బొర్ర బాలయ్యలు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 3,000ల చొప్పున సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రేణురెడ్డి, రాజశేఖర్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రాయిపల్లిలో..

గ్రామానికి చెందిన రాశపల్లి సత్యమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉప్పల వెంకటేష్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌లు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంకటేష్ రూ. 3000, శ్రీనివాస్‌యాదవ్ రూ. 3000 ఆర్థిక సాయం చేశారు. జెడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ ముజిబర్ రహ్మాన్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట: మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన మెతుకుపల్లి లక్ష్మమ్మ ఆదివారం మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియల నిమిత్తం మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి రూ.5వేలు, మాజీ ఎంపీటీసీ సురేష్ రెడ్డి పదిహేను వందలు ఆర్థిక సహాయం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ముగిసిన ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో

మన్సూరాబాద్: తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం, ఫోటోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో ఆదివారం ముగిసింది. చివరి రోజు మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్టాల్స్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు సంకిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫోటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి, శైలేందర్, జయమాధురి, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతోందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. అషాడమాసాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయాకాలనీల్లో భక్తులు అమ్మవారి ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని సాయిబాబాకాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగకు ఎమ్మెల్యే హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లతశ్రీ శ్రీశైలంగౌడ్, మాజీ కౌన్సిలర్ విజయకుమార్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

షాబాద్: ప్రజలు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య, పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని హైతాబాద్ గ్రామంలో బోనాల జాతర సందర్భంగా పోచమ్మ, ఈదమ్మ దేవాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే, మధుసూదన్‌రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దేవాలయాల వద్దకు వెళ్ళినప్పుడు నిష్ఠతో పూజలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్‌లు ఖాజామియా పటేల్, జనార్ధన్‌రెడ్డి, రవీందర్‌నాయక్, మహేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, నాయకులు సుభాష్‌రెడ్డి, కిషోర్‌నాయక్, కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సత్యం యాదవ్, మహ్మమద్ జానీ, వెంకట్‌రెడ్డి, కుద్దూస్, బురాన్, యాదయ్య, రాఘవేందర్‌రెడ్డి, అనంత రెడ్డి, శ్రీనివాస్, శేకర్, ప్రశాంత్, శ్రీరాములు, గ్రామస్తులు తదితరులున్నారు.



షాబాద్: పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, మధుసూదన్‌రెడ్డి తదితరులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరిగూడ ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2007–08బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో మంగల్‌పల్లిలోని ఆదిత్య కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. ఎన్నో సంవత్సరాల తరువాత వారు ఒకే చోట కలిసి తమ కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. స్కూల్లో చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. 16 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొప్పు జంగయ్య, రాఘవచారి, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్, గోవింద్, దూస జంగయ్య, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.